క్లుప్తంగా

మౌలిక వసతులు కల్పించాలి

పెద్దాపురం: మండలంలోని ఆనూరు దళిత కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ఏపీ రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతుకూలీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం డివిజన్ కార్యదర్శి దేశెట్టి సురేష్ మాట్లాడుతూ కాలనీ వాసులకు నిర్దిష్ట మైన పట్టాలు మంజూరు చేసి, మౌలిక వసతులు కల్పించాలన్నారు. పైడిమళ్ల నాగరాజు, సత్తియ్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్‌కు వసూళ్లపై విజిలెన్స్ తనిఖీలు

సామర్లకోట: స్థానిక జగనన్న కాలనీలో ఇళ్లకు విద్యుత్ కనెక్షన్‌కు ఒక ఉద్యోగి సొమ్ములు వసూలు చేస్తున్నాడని ముఖ్యమంత్రి కార్యాలయానికి కొందరు లబ్ధిదారులు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి ఎటువంటి డిపాజిట్లు లేకుండా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు ఫిర్యాదుదారుల ఇళ్లకు వెళ్లి సమాచారం సేకరించారు. కనెక్షన్లు పొందిన వారి నుంచి ఫోన్‌పే ద్వారా సొమ్ములు పొందినట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

కుతుకుడుమిల్లిలో మహాశక్తి

కొత్తపల్లి: కుతుకుడుమిల్లి శివారు పెదకలవలదొడ్డి, నిదనందొడ్డిలో బుధవారం మాజీ ఎమ్మెల్యే వర్మ మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ పర్యటించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి, బత్తుల చైతన్య రాజేష్ కుక్కల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మతల్లికి బంగారు సూత్రాల సమర్పణ



అమ్మవారికి మంగళ సూత్రాలు అందజేస్తున్న దాతలు, బంగారు మంగళ సూత్రాలు (అంతర చిత్రంలో)



పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారికి మంగళవారం భక్తులు బంగారు మంగళ సూత్రాలను సమర్పించారు. తుని పట్టణానికి చెందిన దాతలు సరిపె శివాజీ దంపతులు మూడు గ్రాముల బంగారు సూత్రాలను ఈఓ టీవీ సూర్యానారాయణకు అందజేశారు. దాతలకు వేద పండితులు ఆశీర్వచనం అందించి సత్కరించారు. చైర్మన్ గవరసాని వీరాస్వామి, సభ్యుడు లక్కాకుల కృష్ణ, గవరసాని రాజశేఖర్ తదితరులున్నారు.

మహిళలకు సర్టిఫికెట్ల అందజేత



శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రతినిధులు

కొత్తపల్లి: మూలపేటలోని మహిళా నైపుణ్య అభివృద్ధి ప్రతిభా కేంద్రంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు, యువతకు మంగళవారం సీనియర్ ఉపాధ్యక్షుడు, ప్లాంట్ హెడ్ అములూరు భాస్కర రావు, లైఫియాస్ ఫార్మా లిమిటెడ్ చేతుల సర్టిఫికెట్లను అందజేశారు. సామాజిక అభివృద్ధి కార్యాక్రమంలో భాగంగా యువత, మహిళా సాధికారతకు ప్రాధాన్యత కల్పిస్తూ నైపుణ్య కేంద్రాలను అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిర్వహిస్తోందని తెలిపారు. శిక్షణ పొందిన 67మందికి సర్టిఫికెట్లను అందజేశారు. యువత అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకొని ప్రైవేట్, ప్రభుత్వ రంగలలో అవకాశాలను అన్వేషించడానికి ఈ కేంద్రం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కెనరా బ్యాంకు మేనేజర్ ధర్మారావు, అరబిందో ఫార్మాఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రత్తిపాడు రూరల్: ఉత్తరకంచిలో ఉపాధి హామీ పనుల నాణ్యతను మంగళవారం బీజేపీ, జనసేన నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు గున్నాబత్తుల రాజుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు దారి మళ్లకుండా ఉండేందుకు సోషల్ ఆడిట్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు. యింటి వీరనాగేశ్వరరావు, రామకృష్ణ, అచ్చారావు, శ్రీను తదతరులు పాల్గొన్నారు.

వంద కుర్చీల అందజేత

తొండంగి: స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి దివీస్ ల్యాబోరేటరీస్ ప్రతినిధులు మంగళవారం వంద కుర్చీలను అందజేశారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు కూర్చునేందుకు వీలుగా ఒంటిమామిడికి చెందిన దివీస్ ల్యాబోరేటరీస్ సీఎస్ఆర్ నిధులతో ప్లాస్టిక్ కుర్చీలను ఏర్పాటు చేయగా వాటిని దివీస్ సీనియర్ మేనేజర్ ఆర్.సుధాకర్ తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యంకు అందజేశారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు ఈఎస్ నాగరాజు, బి.వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యల్లో నిమగ్నం

- మందుల పిచికారీలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వ్యవసాయాధికారులు
- నియోజకవర్గంలో 12వేల హెక్టార్లలో సాగు



రైతుకు సలహా ఇస్తున్న అధికారులు

కొత్తపల్లి: ఖరీఫ్‌లో ఊడ్పులు దాదాపు పూర్తయ్యాయి. సస్యరక్షణ చర్యల్లో రైతులు నిమగ్నమయ్యారు. భూమిలో విత్తనాలు విత్తినప్పటి నుంచి వివిధ రకాల తెగుళ్ల సోకే అవకాశం ఉంటుంది. వాటి నుంచి పంటను కాపాడుకునేందుకు రైతులు దశల వారీగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తారు. వాటి వినియోగంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. నియోజకవర్గంలో కొత్తపల్లి, పి.తాపురం, గొల్లప్రోలులో సుమారు 12వేల హెక్టార్లలో వరి పంట సాగు జరుగుతోంది.

పురుగుమందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- రెండు లేక మూడు రకాల మందులను కలిపి పిచికారీ చేయాకూడదు. చేతులకు గ్లౌజులు, కళ్లకు అద్దాలు, ముక్కుకు మాస్కును తప్పనిసరిగా వినియోగించాలి.
- పురుగుల మందుల డబ్బాలను నోటితో తీయాకూడదు, మందు ద్రావకాన్ని చేతులతో కలపకూడదు.
- పవర్ స్ప్రేయర్ నాజల్‌ను పెద్దగా చేయకూడదు. పిచికారీ సన్నగా తుంపరలా పడేలా చూసుకోవాలి. వ్యవసాయ అధికారులు సూచించిన మోతదు ప్రకారమే కలుపుకోవాలి. ఉదయం వేళల్లో మందులు మాత్రమే పిచికారీ చేయాలి. గాలి వాలుకు ఎదురుగా ఉండి చేయకూడదు.
- పైరు పెద్దగా ఉన్నపుడు స్ప్రేయర్ మాత్రమే ఉపయోడించాలి.
- పిచికారీ చేసేటపుడు తినడం, తాగడం, పొగతాగడం, కళ్లు నులుముకోవడం, నోటిలో వేళ్లను పెట్టుకోవడం వంటివి చేయాకూడదు.

గాయాలైన చేతులతో మందులను తాకకూడదు.

- మందుల డబ్బాలను చిన్నపిల్లలకు అందకుండా జాగ్రత్తగా ఉండాలి.
- ఖాళీ డబ్బాలను ఇంటి అవసరాలకు ఉపయోగించకూడదు. గొయ్యి తీసి వాటిని పాతి పెట్టేయాలి.



ఎరువులు చల్లుతున్న రైతు

- పిచికారీ పూర్తయిన వెంటనే స్నానం చేయాలి. ధరించిన దుస్తులను ఇతర దుస్తులతో పాటుగా ఉతకకూడదు.

అవసరం మేరకే వినియోగించాలి



ఎరువులు, మందులను పంటలకు అవసరం మేరకు వినియోగించాలి. ఏ పంటైనా మొదటి 45 రోజుల్లో వచ్చే రోగాలకు తట్టుకునే సామర్థ్యం ఉంటుంది. రైతులు వ్యవసాయాధికారుల సలహాలను పాటిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

–జోగిరాజు, మండల వ్యవసాయ అధికారి, కొత్తపల్లి

సూచనలు ఇస్తున్నాం



రైతులకు ఎప్పటికప్పుడు పంటల సాగుపై సలహాలను అందిస్తున్నాం. ఏ సమయంలో ఎంత మోతాదులో మందులను ఉపయోగించాలో తెలియజేస్తున్నాం. నాణ్యమైన మందులు, ఎరువులను కూడా ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచుతున్నాం.

–జగదీశ్వరి, వీహెచ్ఏ, కొత్తపల్లి

ఓటర్ల ఇంటింటి సర్వే వందశాతం పూర్తి

పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్షన్ అధికారి సుబ్బారావు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎలక్షన్ ఆఫీసర్ సుబ్బారావు

పిఠాపురం: ఓటర్ల జాబితా ప్రీ రివిజన్ చర్యల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం పిఠాపురం నియోజకవర్గంలో ఇంటింటి సర్వే వంద శాతం పూర్తయిందని పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్షన్ అధికారి సుబ్బారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 21వ తేదీ నుంచి ఇంటింటి ఓటర్ల జాబితా సవరణ క్షేత్ర స్థాయిలో బూత్‌లెవెల్ అధికారుల ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ప్రతి వారం సమావేశమై సర్వే విషయాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామన్నారు. బీఎల్‌వో యాప్ ద్వారా ఇంటింటి సర్వే సాంకేతిక కారణాల వల్ల నెమ్మదిగా జరుగుతోందని ఆయన తెలిపారు. చీఫ్ ఎలక్షన్ అధికారి ఇచ్చిన ఆదేశాల మేరకు ఫిజికల్‌గా ఇంటింటి సర్వే చేస్తుండగా, బీఎల్‌వో యాప్‌లో గొల్లప్రోలు రూరల్ మండలంలో 98శాతం, గొల్లప్రోలు నగరపంచాయతీలో 94 శాతం, పిఠాపురం మండలంలో 93 శాతం, పిఠాపురం పట్టణంలో 91 శాతం, యు.కొత్తపల్లి మండలంలో 95 శాతం పూర్తయ్యిందన్నారు. నియోజకవర్గం మొత్తం మీద 94.57 శాతం ఇంటింటి సర్వే ఆన్‌లైన్ చేశామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఒకే డోర్ నంబర్‌పై 10 మందికన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న 1399 డోర్ నెంబర్లు పరిశీలించి 20847 మంది ఓటర్ల వివరాలను విచారణ చేశామన్నారు. వీరి నుంచి ఫాం నంబర్-7, 8 తీసుకుని తదుపరి ప్రక్రియ కొనసాగిస్తున్నామన్నారు. ఈ వివరాలన్నింటిని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ నాయకులుకు తెలియజేశామన్నారు. వారి సూచనలు, అభ్యంతరాలు వారం రోజుల్లోగా తెలియజేసి తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీ కోసం సహకరించాల్సిందిగా ఆయన రాజకీయ పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

పిల్లలు బడిలోనే ఉండాలి



బాల కార్మికుడికి కౌన్సెలింగ్ ఇస్తున్న కార్మిక శాఖాధికారులు

పెద్దాపురం: బడి ఈడు పిల్లలను కార్మికులుగా మార్చవద్దని కార్మిక శాఖాధికారి వి.పద్మావతి (కాకినాడ) అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో మంగళవారం అధికార బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మిక చట్టాలపై వర్తకులు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలలను ఎవరైనా కార్మికులుగా ఉపయోగించుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అనంతరం దర్గా సెంటర్, మెయిన్‌రోడ్డు, మార్కెట్ సెంటర్లలో పర్యటించి 14 నుంచి 18 ఏళ్లలోపు ఉన్న బాల కార్మికులను గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.హరికృష్ణ, సీహెచ్ ఉమాదేవి, క్రాంతిలాల్, వీవీ రమణ, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హౌసింగ్ చైర్మన్ దవులూరి



గొంచాల సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

సామర్లకోట: ప్రజల ముంగిటకే వచ్చిన ఆధార్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలో పండ్రవాడ, పవర, చంద్రంపాలెం, నవర, గొంచాల గ్రామాలల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వలంటీర్లు, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్లతో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా శాఖలకు చెందిన ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని వివరించాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలోను ఆధార్ సేవలను ప్రజల వద్దకే తీసుకువచ్చి ఆధార్ సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. త్వరలో ముఖ్యమంత్రి జగన్ సామర్లకోట వస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపే అవకాశం వచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామర్లకోటలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ సభకు అధిక సంఖ్యలో అభిమానులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మండల వైస్ ఎంపీపీ పేరిడి వెంకట్రాయుడు, ఎంపీడీఓ డి.శ్రీలలిత, ఈఓపీఆర్డీ కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, ఎలిశెట్టి నరేష్, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెంకే శ్రీను, చీమల భవాని తదితరులు పాల్గొన్నారు.

మరింత వేగంగా ఓటర్ల రీ సర్వే

- ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో అవసరం
- అవగాహన సదస్సులో ఆర్డీవో రామారావు



వివిధ పార్టీల ప్రజా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రామారావు

పెద్దాపురం: నియోజకవర్గంలో చేపట్టే ఓటర్ల రీ సర్వే వేగవంతంగా జరుగుతోందని, అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు సహకారాన్ని అందించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జేఎస్ రామారావు కోరారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ చాంబర్‌లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా రీ సర్వే మరింత వేగంగా జరుగుతోందన్నారు. ఓటరు జాబితాలపై ప్రజల్లో అపోహలు తొలగాలంటే వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇప్పటి వరకు ఫారం-6కు సంబంధించి 658 దరఖాస్తులు, ఫారం-7కు 812 దరఖాస్తులు, ఫారం-8కు 178 దరఖాస్తులు అందాయన్నారు. సమావేశంలో తహసీల్దార్ వి.జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, మేనేజర్ జ్యోతిరాణి, ఎన్నికల డీటీ కాంతారావు, జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, (వైఎస్సార్ సీపీ), రంధి సత్యనారాయణ (టీడీపీ) చింతా శ్రీనివాసరావు (వైఎస్సార్ సీపీ)లతో పాటు ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ ది బెస్ట్ ఇస్రో



ఇండియా ఆకారంలో ఉన్న ఏపీఎంఎస్ విద్యార్థులు

ఇండియా ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

తుని రూరల్: చారిత్రాత్మక ఘట్టానికి మరి కొన్ని గంటల దూరంలో ఉన్న చంద్రయాన్-3కి, ఇస్రో శాస్త్రవేత్తలకు తుని మండలం హంసవరంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు వినూత్నంగా ఆల్‌ది బెస్ట్ (శుభాకాంక్షలు) చెప్పారు. మంగళవారం ప్రిన్సిపాల్ పుల్ల పద్మజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో చంద్రయాన్-3 రాకెట్ చుట్టూ భారతదేశ పటం ఆకారంలో విద్యార్థులు మానవహారంగా నిలిచి ఆల్ ది బెస్ట్‌గా చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికను అనుసంధానం చేస్తూ మానవ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఇస్రోకి మనమంత ఎంతో రుణపడి ఉన్నామన్నారు. చంద్రయాన్-3 విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ తమ విద్యార్థులు, ఉపాధ్యాయులు మానవహారంగా నిలిచారన్నారు. చందమామపై చంద్రయాన్-3 కాలు మోపే ఘట్టాన్ని ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించేందుకు తమ విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆమె వివరించారు. దీనివల్ల ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాం.. అందుకే మళ్లీ వచ్చాం

- ఎమ్మెల్యే పెండెం దొరబాబు
- దుర్గాడలో గడపగడపకూ మన ప్రభుత్వం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

పిఠాపురం: ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశారు కాబట్టే మీ ముందుకు ఇలా రాగలుగుతున్నాం అంటూ ప్రజలను పలకరించారు ఎమ్మెల్యే పెండెం దొరబాబు. ఆయన మంగళవారం గొల్లప్రోలు మండలం దుర్గాడ కొత్తగా నిర్మించిన జగనన్న కాలనీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారికి అందుతున్న పథకాలను చదివి వినిపించి అవన్నీ అందుతున్నాయా లేదా అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల దగ్గరకు ధైర్యంగా రాగలుగుతున్నాం అంటే చెప్పిన దాని కంటే ఎక్కువ చేయగలిగాం కాబట్టి రాగలుగుతున్నామని గతంలో ఏ ప్రభుత్వం హయాంలోను పదవి వచ్చాకా ఏ నాయకుడు ఇలా తిరగలేదన్నారు. పదవిలో ఉండగా ప్రజలే నాయకుల దగ్గరకు రావాలి తప్ప నాయకుడనేవారు ఎవరూ ప్రజల దగ్గరకు వెళ్లినట్లు చరిత్రలో లేదన్నారు. అయితే మనం ప్రజల నుంచి ఎన్నుకోబడ్డాం కాబట్టి మనం ప్రజల్లోనే ఉండాలంటూ సీఎం వైఎస్ జగన్ ఆదేశించడంతో అందరూ ప్రజల్లో తిరుగుతున్నామన్నారు. ఇప్పటికే అన్ని చేసినా ఇంకా ప్రజలకు ఏం కావాలో అడగి మరీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజల విజ్ఞప్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి వెంటనే తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడపగడపకూ కార్యక్రమానికి వస్తున్న స్పందన ప్రతి పక్షాల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తోందన్నారు. గత టీడీపీ హయాంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ఒక్క పథకం కూడా అందకుండా వివక్షత చూపించారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పార్టీలకు అతీతంగా పథకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. టీడీపీ నేతలకే పథకాలు ఇస్తున్నామని వివక్షత అనేది ఎక్కడా లేకుండా ప్రభుత్వ పథకాలు పంపిణీ చేస్తు పారదర్శకంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల శ్రీనివాసు, శివకోటి అప్పలకొండ, వెలుగుల సత్యనారాయణ, వైస్ సర్పంచ్ పంపన సూర్యచంద్రరావు, గ్రామ నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు వైఎస్సార్ సీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

- నాయకులు, కార్యకర్తలకు దవులూరి పిలుపు
- నియోజకవర్గస్థాయి సమావేశం



నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

సామర్లకోట: జగనన్న కాలనీలోని సామూహిక గృహ ప్రవేశాలకు హాజరుకానున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని దొరబాబు పేర్కొన్నారు. అటువంటి ముఖ్యమంత్రి మొట్టమొదటి సారిగా నియోజకవర్గంలోని సామర్లకోట జగనన్న కాలనీలో సామూహిక గృహ ప్రవేశాలల్లో పాల్గొనడానికి వస్తున్నారని తెలిపారు. నవరత్న పథకాలలో ఆయన ఎంతో ఇష్ట మైన పేదలందరికీ ఇళ్ల కోసం సామర్లకోట రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు గిరజాల బాబు, ఎంపీపీలు బొబ్బరాడ సత్తి బాబు, పెంకే సత్యవతి, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, చైర్‌పర్సన్ గంగిరెడ్డి కృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ అచ్చిరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఇలక్కియ
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష



సమీక్షలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతున్న జేసీ ఇలక్కియ

సామర్లకోట: స్థానిక ఈటీసీ లే అవుట్ జగనన్న కాలనీలో ఆయా శాఖల అధికారులకు అప్పగించిన పనులను వేగంగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షలో ఆమె పాల్గొన్నారు. ఈ మేరకు సచివాలయ కార్యదర్శుల నుంచి హౌసింగ్, మున్సిపల్, ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్ అధికారులతో విడివిడిగా సమీక్షించారు. ఆయా శాఖల సిబ్బందికి అప్పగించిన విధులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సీఎం జగన్ పర్యటన విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని సూచించారు. సచివాలయ కార్యదర్శులు ఇప్పటి వరకు ఇళ్ల పనులు ప్రారంభించని వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలు, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. డీఎల్‌డీఓ కె.ప్రసాద్‌రాజు, హౌసింగ్ డీఈ రాజు, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, మెప్మా సీటీ మిషన్ మేనేజరు సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రత్తిపాడు: విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరమ్ చైర్‌పర్సన్, మాజీ న్యాయమూర్తి బి.సత్యనారాయణ తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం పూర్వ తూర్పు గోదావరి జిల్లా స్థాయి విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కార న్యాయస్థానం కార్యక్రమాన్ని నిర్వహించారు. వినియోగదారుల సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించారు. న్యాయస్థానంలో 11 విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జగ్గంపేట డీఈ కె.రత్నాలరావు, ప్రత్తిపాడు ఏడీఈ రాజశేఖర్, హరిబాబులతో పాటు ఏలేశ్వరం, అన్నవరం తదితర సబ్ స్టేషన్ల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

GENERAL PUBLICATION
... M/s. SHRIRAM FINANCE LIMITED ... [illegible]
Sri KAMMILA VEERENDRA BABU, ... [illegible]
SCHEDULE : [illegible]
G.S.M.H. SWAMY, ... G.A.S.S. JYOTHI, ... Advocates ... KAKINADA [illegible]

GENERAL PUBLICATION
... M/s. SHRIRAM FINANCE LIMITED ... [illegible]
Sri KAMMILA VEERENDRA BABU, ... [illegible]
SCHEDULE : [illegible]
G.S.M.H. SWAMY, ... G.A.S.S. JYOTHI, ... [illegible]

GENERAL PUBLICATION
[illegible]
G.S.M.H. SWAMY, ... G.A.S.S. JYOTHI, ... [illegible]

GENERAL PUBLICATION
[illegible]
G.S.M.H. SWAMY, ... G.A.S.S. JYOTHI, ... [illegible]